నకిలీ సీబీఐ అధికారులు ఇద్దరు అరెస్ట్



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 19 నవంబర్ 2025 | 8 పేజీలు

విశాలాంధ్ర-మదనపల్లె: వాట్సాప్ ద్వారా కాల్స్ చేసి, అమాయక ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్న నకిలీ సిబిఐ అధికారులు వెంకటేష్ (35), వినోద్‌యాదవ్ (45)లను మంగళవారం అరెస్ట్ చేసి డిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర, టూ టౌన్ సీఐ రాజారెడ్డి లు తెలిపారు. ఈ మేరకు స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ సీబీఐ అధికారులుగా నమ్మించి డిజిటల్ అరెస్ట్ పేరుతో 72 ఏళ్ల వృద్ధురాలి నుంచి రూ.36లక్షలు వసూలు చేసిన కేసులో వీరిని అరెస్ట్ చేశామన్నారు. నిందితుల బ్యాంకు ఖాతాల్లోని రూ.97లక్షలను పోలీసులు ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వినోద్ ఆదేశాల మేరకు, మరో నిందితుడు వెంకటేష్ ఢిల్లీ వెళ్లి అక్కడి సైబర్ నేరగాళ్ల ముఠా

సాహు, దీపక్, జాక్ లతో కలిసి ఒక హోటల్ గదిలో కుట్ర పన్ని మదనపల్లె పట్టణానికి చెందిన గర్లా కృష్ణవేణమ్మ (72)కు వాట్సప్ కాల్ చేసి తాము బెంగళూరు సీబీఐ అధికారులమని నమ్మబలికారన్నారు. మీ ఆధార్ కార్డు ..మిగతా 2లో

నువ్వా.. నేనా..?

- జమ్మలమడుగు వైసిపి ఇన్చార్జి బాధ్యతలు ఎవరికో..!
- పిఆర్ వైపు పార్టీ అధిష్టానం మొగ్గు..
- ఎమ్మెల్సీకె అంటున్న పార్టీశ్రేణులు..
- గందరగోళానికి తెరదించనున్న అధినేత జగన్..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బాధ్యతలను ఆ పార్టీ అధిష్టానం ఎవరికి అప్పగిస్తుందన్న ఉత్కంఠ ఆ పార్టీ శ్రేణుల్లో నెలకొంది. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి చేతిలో వైసీపీ అభ్యర్థిగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పరాజయం పాలయ్యారు. నాటి నుండి డాక్టర్ సుధీర్ రెడ్డి పార్టీతో అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పార్టీ అధిష్టానం కూడా నియోజకవర్గంలోని ఆరు మండలాలను రెండు విభాగాలుగా విభజించి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌కు మూడు, ఎమ్మెల్సీ రామ సుబ్బా రెడ్డికి మూడు వంతున మండలాలు అప్పగించింది. పార్టీ నిర్ణయంపై అసంతృప్తితో ఉన్న డాక్టర్ సుధీర్ రెడ్డి తన మండలాల్లో కోటి సంతకాల ..మిగతా 2లో

ఉత్తమ జాతీయ జలశక్తి పురస్కారాన్ని అందుకున్న కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ఉత్తమ జాతీయ జలశక్తి పురస్కారాన్ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అందుకున్నారు. ఈ పురస్కారాన్ని భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఆయన అందుకున్నారు. జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని జలవనరులు నదుల అభివృద్ధి తదితర అంశాలలో 2024 సంవత్సరానికి గాను 6వ జాతీయ జలశక్తి అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నీటిని సంరక్షించడం నీటిని సమర్థవంతంగా నిర్వహించడం తదితర కార్యక్రమాలు చేపట్టిన గ్రామపంచాయతీ జిల్లా, రాష్ట్రాలకు ఈ పురస్కారాలు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాకు జాతీయ స్థాయిలో మదనపల్లి మండలం కొత్తవారిపల్లె పంచాయితీ దుబ్బిగానిపల్లి గ్రామపంచాయతీకి ప్రథమ స్థానం లభించింది. ఈనెల 18న మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పురస్కారం లభించడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్గా మరింత బాధ్యతను పెంచిందన్నారు. దుబ్బిగానిపల్లి గ్రామంలో సుమారు 75 లక్షల రూపాయలతో వాటర్షెడ్ పనులు నిర్వహించారు. 2024 డిసెంబర్లో కేంద్ర జల శక్తి బృందం సభ్యులు ఈ వాటర్షెడ్ పనులను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు ఈ వాటర్ షెడ్ లో నిలువ అయ్యి భూగర్భ జలాలు పెరిగి సత్ఫలితాలను ఇచ్చాయి. పిడి డ్వామా మద్దిలేటి పాల్గొన్నారు. ..మిగతా 2లో

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కమలాపురం నియోజకవర్గంలో ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల నిమిత్తం.. మంగళవారం మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఎపి అగ్రికల్చర్ కో ఓపరేటివ్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఏపీ మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.మనజీర్ సమూన్ జిలాన్‌లతో కలిసి పెండ్లిమర్రి మండలంలోని పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. 19న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంలో 1,94,047మంది రైతులకు రూ.131.37కోట్ల లబ్ది మొత్తాన్ని రైతులకు పంపిణీ చేసి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంపిక చేసిన పెండ్లిమర్రి మండలంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి.. రైతుల పంట పొలాల పరిశీలన, పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ లబ్ధి పంపిణీ కార్యక్రమం కోసం పెండ్లిమర్రి మండల పరిధిలోని చిన్నదాసరి పల్లె పంట పొలాలు, బైరవగుట్ట వద్ద ఏర్పాటు చేసే రచ్చబండ కార్యక్రమం, వెల్లటూరులోని గ్రోమోర్ ఫర్టిలైజర్, సీడ్స్, ఫెస్టిసైడ్ సెంటర్‌ను, వెల్లటూరులోని పీఎం జెడ్పి హైస్కూల్ ప్రాంగణంలో హెలిప్యాడ్ ఏర్పాట్ల ను మరియు పనులను పరిశీలించి అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి హాజరయ్యే కార్యక్రమాలకు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వారితో పాటు అధిక ..మిగతా 2లో

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

- జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

విశాలాంధ్ర-కడప: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వ తేదీన పెండ్లిమర్రి మండలంలోని చిన్నదాసరిపల్లి, వెల్లటూరు పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పగడాలపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రీఫింగ్ నిర్వహించి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ ఎస్పీ సూచించారు.వెల్లటూరు లోని హెలిప్యాడ్, ముఖ్యమంత్రి గారి కాన్వాయ్ మార్గం, ప్రజా వేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్త్ విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో, క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమ ప్రాంతం వరకు కాన్వాయ్ రిహార్సల్స్‌ను నిర్వహించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు నిర్వహిస్తూ పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, సి.ఎం సెక్యూరిటీ అధికారి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ జిల్లాలోని, ఇతర జిల్లాల నుండి బందోబస్తు నిమిత్తం వచ్చిన డి.ఎస్.పి లు, సి.ఐలు, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నువ్వా.. నేనా..!

మొదటి పేజీ తరువాయి

సేకరణతో పాటుఇతరత్రా కార్యక్రమాలను కూడా నిర్వహించలేదు. మరోవైపు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కోటి సంతకాల సేకరణ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డిలను ఆహ్వానించి విజయవంతంగా నిర్వహించడం చర్చ నియాంశంగా మారింది. ఇదే సమయంలో డాక్టర్ సుధీర్ రెడ్డి పర్యవేక్షణలోని ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం మండలాలకు చెందిన వైసిపి శ్రేణులు అయోమయానికి గురై గందరగోళంలో పడ్డారు. పార్టీ పిలుపిచ్చిన కార్యక్రమాల నిర్వహణపై డాక్టర్ సుధీర్ అనాసక్తి చూపుతుండడంతో ఈ మండలాలకు చెందిన కొంతమంది ఎంపీ వైయస్ అవినాష్ ను కలిసి నాయకత్వం సమస్యపై ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో త్వరలోనే నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పేరును అధిష్టానం ప్రకటిస్తుందని ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి సంయుక్తంగా జమ్మలమడుగు వేదికగా ప్రకటించడం జరిగింది. ఈ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్న డాక్టర్ సుధీర్ రెడ్డి అనుయాయులు కొందరు సుధీర్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించి పులివెందులలో ఎంపీ అవినాష్‌ను కలిశారు. మరుసటి దినం హైదరాబాదులో డాక్టర్ సుధీర్ ఎంపీ అవినాష్ రెడ్డి ని కలుసుకొని చర్చించారు. వీరిరువురిమధ్య సాగిన చర్చల సారాంశం బయటికి బహిర్గతం కావడం లేదు. కానీ ఇకపై రాజకీయంగా చురుగ్గా వ్యవహరించాలని డాక్టర్ సుధీర్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ శ్రేణులద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పార్టీ సారధ్య బాధ్యతలు రామసుబ్బారెడ్డి కి అప్పగిస్తారా లేక డాక్టర్ సుధీర్ రెడ్డికి అప్పగించడం జరుగుతుందా అనే చర్చ ఆ పార్టీ శ్రేణుల్లో నెలకొంది. పార్టీ అధిష్టానం పిఆర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ ఊపందుకుంది. పార్టీ అధిష్టానం ఎప్పుడు ఎవరికి ఇంచార్జి పగ్గాలు చేతికి ఇస్తుందో ఎవ్వరూ చెప్పలేకున్నారు. పార్టీ శ్రేణుల్లో నెలకొన్న గందరగోళానికి వైసీపీ చీఫ్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలోనే తెరదించనున్నట్లు ఆ పార్టీ ఉన్నతస్థాయి వర్గాల ద్వారా తెలుస్తోంది.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన..

మొదటి పేజీ తరువాయి

సంఖ్యలో రైతులు వచ్చే అవకాశం ఉండడంతో.. ఆయా ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు యంత్రాంగం, సీఎంవో భద్రతా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రాష్ట్ర వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కృపాదాస్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్ర మోహన్, చిన్నయ్య, కెవికె శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్ కుమార్, డ్వామా, డీఆర్డీఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్ తదితర జిల్లా అధికారులు, నాయకులు పుత్తా నరసింహారెడ్డి, రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి ,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంచూరు

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ -కడప ప్రధాన రహదారి మండలంలోని కుంభగిరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని మంగళవారం ఉదయం ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కి మూల నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా అర్చకులు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి అర్చకులు ఆలయ మర్యాదలతో సూర్యనారాయణరెడ్డికి స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజే శారు. అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆల య చైర్మన్ జెబి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద వృద్ధాశ్రమం వసతి గృహం లో నీ వృద్ధులకు పంచలు, చీరలు పంపిణీ చేశారు.

ఆడపిల్లలను అన్ని రంగాలలో ముందుకు రానివ్వాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు అన్ని విద్య రంగాల నుండి క్రీడా రంగాల వరకు పురుషులతో సమానంగా ఆడపిల్లలను రాణించేలా తల్లిదండ్రులు చూడాలని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బస్వాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలోని బేటి పడావో బేటి బచావో కార్యక్రమాన్ని అంగన్వాడి సిడిపిఓ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ ముంతాజ్ బేగం అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉందని వారి సంఖ్య పెంచాలని ఆడపిల్లలను పురుషులతో పాటు సమానంగా చూడాలని బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆడపిల్లలకు చిన్నవయసులో వివాహాలు చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. స్కానింగ్ ద్వారా ఆడపిల్ల అయితే అబార్షన్ చేయించడం వంటి జరుగుతున్నాయని అటువంటి జరగకుండా చట్టాలను కఠినంగా అమలు చేస్తుందన్నారు. వీటిని అరికట్టేలా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలు సమిష్టి కృషితో ముందుకు పోవాలన్నారు. సూపర్వైజర్ ప్రత్యూష, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి, మహిళా పోలీస్ శ్రీజ రాణి, నాగ మల్లేశ్వరి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సీబీఐ అధికారులు ఇద్దరు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

ఒక హ్యూమన్ ట్రాఫి కింగ్ కేసులో ఉందని త్వరలోనే నిన్ను, మీ కుటుంబాన్ని అరెస్ట్ చేస్తామని కృష్ణవేణమ్మను భయపెట్టారు. భయపడిన కృష్ణవేణమ్మ మొత్తం రూ.36 లక్షలను వారు చెప్పిన వివిధ బ్యాంకు ఖాతాలకు కొద్ది కొద్దిగా డిపాజిట్ చేసింది. అనంతరం వారిపై అనుమానం వచ్చిన కృష్ణవేణమ్మ మదనపల్లి రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన సీఐ, సైబర్ టీం, ఐటి పార్టీలతో ముమ్మర దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిలు వెంకటేష్, వినోద్ లను పీలేరు టౌన్, రైల్వే గేట్ వద్ద అదుపులోకి తీసుకొని, వారి బ్యాంకు అకౌంట్లో ఉన్న రు.97లక్షలు ఫ్రీజ్‌చేశారు. వారి మొబైల్ ఫోన్లను కూడా సిజ్ చేసి వారిద్దరిని డిమాండ్ కు తరలించారు. సైబర్ మోసాల్లో భా గంగా, కొందరు వ్యక్తులు వాట్సాప్ ఫోన్ కాల్స్ ద్వారా అమాయక ప్రజలను ట్రాప్ చేస్తున్నారని, నకిలీ గుర్తింపు కార్డులు, పోలీస్ యూనిఫాంలో ఉన్న వ్యక్తులను వీడియో కాల్స్‌లో చూపించి, తాము సీబీఐ అధికారులుగా నమ్మించి, భయపెట్టి డబ్బులు దోచుకుంటున్నారన్నారు. అలాంటి కాల్స్ వచ్చిన సమయంలో సమీపంలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రస్తుత కేసులో అరెస్ట్ అయిన వినోద్, వెంకటేష్ లు వాట్సాప్ కాల్స్ కాంబోడియా ఐపి అడ్రెస్‌ల ద్వారా రూట్ చేయడం, నకిలీ ఎఫ్ ఐ ఆర్ లు, ఈడీ, సీబీఐ నోటీసుల్లాంటి ఫోర్జరీ పత్రాలను బాధితులకు పంపి డిజిటల్ అరెస్ట్ పేరుతో బాధితులను భయపెట్టి డబ్బులు వసూలు చేయడం జరుగుతోందన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయరనే విషయాన్ని గ్రహించాలన్నారు.

శివాలయాన్ని దర్శించుకున్న పోతిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమామిళ్ల మండలం బి కోడూరు మండలం మధ్యలో వెలిసియున్న అతి పురాతన దేవాలయం. ఎన్నో మహిమలు కలిగిన ప్రదేశం.దప్పిలమ్మ గుడి ని. మరియు శివాలయాన్ని దర్శించుకున్న దంపతులు. మాజీ ప్రభుత్వ సలహాదారు పి ఆర్ అండ్ ఆర్ డి ఏపీ. పోతిరెడ్డి నాగార్జున రెడ్డి . శ్రీమతిసురేఖ దంపతులు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ దాదాపు 1000 సంవత్సరాల క్రితం ఇక్కడ నిర్మించబడిన అతి పురాతన దేవాలయం దప్పిలమ్మ గుడి ఇక్కడ మునులు . తపస్సు చేశారని. ఈ ప్రదేశం మహిమ గలిగిన ప్రదేశమని. కొండ పై భాగం కోనేరు.నుండి ఎప్పటికీ నీరు వస్తూ ఉండడం. ఎంత కరువు వచ్చినా ఇక్కడ నీరు ఉండడం. ఈ స్థలం యొక్క ప్రత్యేకత. ఇక్కడ శివాలయం మరియు దప్పిలమ్మ గుడి ఉండటం రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి దర్శించుకోవడం ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఇక్కడికి ప్రజలు రావడం జరుగుతూ ఉంది.

శుభ్రత - ఆరోగ్య భద్రత

- నేడు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: నాలుగు దశాబ్దాల క్రితం వరకు గ్రామీణ జీవనంలో బహిరంగ మలమూత్ర విసర్జన ఒక సాధారణ దృశ్యంగా ఉండేది. పొలాలు, వాగులు, బీడు భూములు ప్రజల దినచర్యలో భాగమయ్యేవి. అయితే కాలక్రమేణా పర్యావరణ కాలుష్యం పెరగడం, నీటి మూలాలు కలుషితమవడం, వ్యాధుల విస్తరణ వంటి సమస్యలు పెరగడంతో ఈ అలవాట్లు సమాజానికి ప్రమాదమని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి 2013లో నవంబర్ 19న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంగా ప్రకటించింది. ఈ దినోత్సవం ఉద్దేశ్యం..ప్రతి మనిషికి సురక్షిత పారిశుధ్య హక్కు ఉండేలా ప్రభుత్వాలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ప్రేరేపించడం. భారతదేశంలో కూడా ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకుంది. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి %-% ప్రతి కుటుంబానికి గౌరవం అనే నినాదంతో స్వచ్ఛ భారత్ మిషన్ను ప్రారంభించింది. ప్రజల భాగస్వామ్యంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రమంలో అనేక గ్రామాలు “ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ”గా గుర్తింపు పొందాయి. అయితే, ఇంకా కొంతమంది ప్రజల్లో పాత అలవాట్లు, నీటి కొరత, అవగాహన లోపం వంటి కారణాల వల్ల బహిరంగ విసర్జన కొనసాగుతోంది. దీని వల్ల పర్యావరణం కలుషితమవటమే కాకుండా, ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా పిల్లలు, మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మనం గుర్తుంచుకోవాల్సినది ఒక్కటే. శుభ్రమైన మరుగుదొడ్లు ప్రతి ఇంటిలో ఉండడం, వాటిని ఉపయోగించడం. ఇదే నిజమైన అభివృద్ధి సూచకం. పారిశుధ్యమే ఆరోగ్యానికి, ఆరోగ్యమే అభివృద్ధికి పునాది.

క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కలికిరి: మండలంలోని మేడి కుర్తిలో తిరుపతి ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకాన్ని వారం రోజులుగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండోరోజు జెడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రదీప్, అసోసియేట్ డీన్ రేప్రజెంటేటివ్ జ్యోతి, పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్ పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన

విశాలాంధ్ర-కలికిరి: మండలంలోని పాలెం గ్రామంలో కెవికె శాస్త్రవేత్తలు రైతులకు మంగళవారం విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. వివిధ పంటల్లో నేల ద్వారా సంక్రమించే తెగుళ్ళు, కీటకాలు వాహకాలుగా కలుగచేసే తెగుళ్ళు దిగుబడిని తగ్గిస్తున్నాయని, నివారణ మార్గాలను వివరించారు.

ఘనంగా పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారం పోలేరమ్మ అమ్మవారి గుడిచుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్యాచారి తెలిపారు. మంగళవారం రోజు భక్తులతో రథోత్సవంను నిర్వహించారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారు కోరారు. కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ అర్చకులు పవన్, మిథున్, సిబ్బంది గురుప్రసాద్, చిన్న సుబ్బరాయుడు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల పుస్తకాలను అందజేసిన ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండలంలోని 12పంచాయతీలకు సంబంధించిన కోటి సంతకాల సేకరణ పుస్తకాలను అట్లూరు మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ముదమాల ప్రభాకర్‌రెడ్డి, బద్వేల్ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా సుధకు మంగళవారం అందజేయడం. అనంతరం బద్వేలు మున్సిపాలిటి సంబంధించిన కోటి సంతకాల సేకరణకు సంబంధించిన పుస్తకాలను ఎమ్మెల్యే సుధకి బద్వేల్ మండల నాయకులు అందజేయడం జరిగింది. వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి పొన్నపోలు బ్రహ్మానంద రెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి బద్వేలు మండల పార్టీ అధ్యక్షులు మల్లేశ్వర రెడ్డి, మునిసిపాలిటీ వైస్ ఛైర్మన్ గోపాలస్వామి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఏరియా కన్వీనర్ సత్యనారాయణ, సునీల్ జిల్లా బీసీ వింగ్ కార్యదర్శి ఆలా చెంచయ్య, 14వ వార్డు ఇంచార్జి మౌలాలి, గోపవరం మండల కన్వీనర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించు కొని మంగళవారం నాడు బాల బాలికల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎన్.ఉమాదేవి ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రంలో వసంత పేట ముసిపల్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు గుర్రప్ప, ఉపాధ్యాయులు, ప్రముఖ సాహితీ వేత్త జింకా సుబ్రమణ్యం, 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, రిటర్న్ క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు శాఖా గ్రంథాలయం నందు విద్యార్థులకు పోటీ కార్యక్రమంలో భాగంగా కరెంట్ అఫైర్స్, జీకే మీద రిటర్న్ క్విజ్ కాంపిటీషన్స్ ను ఏర్పాటు చేశారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రిటైర్ ఉపాధ్యాయులు చాడా మునిశేఖర్ రెడ్డి, జెవివి కన్వీనర్ చంద్రశేఖర రావు, పాఠశాల ఉపాధ్యాయుడు కమాల్ భాష పాల్గొన్నారు. 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలా రెడ్డిని కలిసిన ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విజయ వాడ లోని పార్టీ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డిని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజక వర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలు, కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళికలు తదితర విషయాలు సమావేశంలో చర్చకు వచ్చాయి.

ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం మంజూరు చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కొండాపురం పట్టణం ముంపునకు గురైనది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ముంపునకు గురయ్యాయి. గండికోట వెనుక జలాలు పాఠశాల, కాలేజీలకు సమీపంలో చేరడంతో అక్కడ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటికి వెంటనే స్థలం మంజూరు చేయాలని కోరుతూ కొండాపురం ఎన్.డి.ఎ కూటమి నాయకులు చామల విష్ణు వర్ధన్ రెడ్డి, చామల శ్రీనివాసుల రెడ్డిలు తహసీల్దార్ గురప్పను కలిసి వినతిపత్రం అందచేశారు.

దీక్షతోనే ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లింపు-రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దీక్షతోనే ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లింపు జరిగిందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సొమ్ము వృధా కాకుండా రిలే నిరాహార దీక్షలు చేసి ఎగ్జిబిషన్ డబ్బు 55 లక్షలు రాబట్టిన వారందరికీ రాచమల్లు ధన్యవాదాలు తెలిపారు. గత 12 రోజులుగా నిర్విరామంగా నిరాహార దీక్షలు చేసి మునిసిపల్ ఖాజానాను భర్తీ అయ్యేలా సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ డబ్బును గుత్తేదారుడు నుంచి ఇప్పటివరకు 55 లక్షల రూపాయలని మున్సిపల్ ఖజానాలో జమ చేయడం జరిగిందని, ఇంకా జీఎస్టీ కి సంబంధించిన సుమారు 34 లక్షల డబ్బును గుత్తేదారుడు చెల్లించిన సందర్భంగా, తాత్కాలికంగా దీక్షలకు విరామం ప్రకటిస్తున్నామని, మిగిలిన ప్రజల డబ్బు కట్టేవరకు కోర్టు ద్వారా పోరాటం చేస్తామని అవసరమైతే ప్రొద్దుటూరు వై.యస్.ఆర్.సి.పి

తరపున మళ్లీ శాంతియుత వాతారణంలో నిరాహార దీక్షలకు పూనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి జంబోరికి సంబేపల్లి హై స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-సంబేపల్లె: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్నోలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి జంబోరి కార్యక్రమంలో పాల్గొనడానికి సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మంగళవారం ఇద్దరు విద్యార్థులు వెళ్లారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు 19వ జాతీయ జంబోరీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ స్కౌట్ మాస్టర్లు మార్ల ఓబుల్ రెడ్డి, చింతం విజయ సారధి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి కార్యకర్తల జోలికొస్తే వదిలిపెట్టం

మదనపల్లి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

విశాలాంధ్ర-రామసముద్రం :మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త జోలికి వస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టమని మదనపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రమేష్ హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంబకూరు పంచాయతీ బలిజపల్లికి చెందిన టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ సీతప్ప ఇంటిపైన ఆయన తండ్రి పైన తీవ్రంగా దాడి చేసిన సిటిఎం కు చెందిన మంజుల లక్ష్మీదేవి సావిత్రి నారాయణమ్మ గజ్జల కృష్ణ అల్లుళ్లు చైతన్య సుధాకర్ పై చర్యలు తీసుకోవాలని రామసముద్రం ఎస్సై రమేష్ బాబుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కొండూరు నారాయణరెడ్డి విజయకుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ చిన్ను రమణ బాలాజీ రెడ్డప్ప రెడ్డి ప్రశాంత్ రెడ్డి లోకేష్ జయకుమార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

సామాజిక న్యాయం ఆత్మగౌరవంకై సీపీఐ నిరసన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా మంగళవారం పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట దేశంలో దళిత గిరిజన, బడుగు బలహీన వర్గాల వారికి సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు లు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుంచి బీసీలపై, దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఈ దేశంలో నేషనల్ క్రైమ్ సర్వే రిపోర్ట్ ప్రకారం మైనార్టీలపై, గిరిజనులపై, దళితులపై 60వేల కేసులు నమోదయ్యాయంటే దేశంలో ప్రజాస్వామ్యం, సమానత్వం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సిపిఐ దగా పడుతున్న అన్ని వర్గాల వారిని ఏకం చేసి ఉద్యమాల ఉధృతి పెంచుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సమితి సభ్యులు రామకృష్ణ, శ్రీనివాసులు రెడ్డి, నరసింహ, జింక గురుస్వామి, హరి, శ్రీను, మీరావలి, మద్దిలేటి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్ తదితరులు పాల్గొన్నారు.

అరులైన ప్రతి ఒక్కరికి ఇల్లు : అన్నమయ్య జిల్లా హౌసింగ్ పీడీ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-రామసముద్రం : అరుహైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నమయ్య జిల్లా హౌసింగ్ పీడీ రమేష్ రెడ్డి తెలిపారు మంగళవారం ఆయన రామసముద్రం మండలంలో పర్యటించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 30000 మంది ఇల్లు నిర్మించుకునేందుకు అర్హులుగా అధికారులు ఎంపిక చేశారని తెలిపారు. పాత బకాయిలు 950 కోట్లు ఉన్నాయని త్వరలోనే ప్రభుత్వం వాటిపైన నిర్ణయం తీసుకుని లబ్ధిదారులకు జమ చేస్తుందని చెప్పారు కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సి ఓ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉమ్రా' యాత్ర మృతులకు చింతల నివాళి

విశాలాంధ్ర-వాల్మీకిపురం :పవిత్ర మక్కా పుణ్యక్షేత్ర సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువు బారిన పడిన'ఉమ్రా' యాత్రికులకు పీలేరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పీఏసీ సభ్యుడు చింతల రామచంద్రారెడ్డి నివాళులర్పించారు. మంగళవారం సాయంత్రం స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మక్కా మృతుల ఆత్మ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇస్లాంలో మక్కాయాత్ర ఎంతో పవిత్రమైనదని, ఈ యాత్రతో యాత్రికుల జీవితం పునీతం అవుతుందన్నారు. ఇలాంటి పవిత్ర యాత్రకు వెళ్లిన హైదరాబాద్ నగర నివాసులు బస్సు దగ్ధమై జరిగిన ప్రమాదంలో కన్నుమూయడం వారి కుటుంబాల్లో అంతులేని విషాదాన్ని నింపిందన్నారు. పవిత్ర ఉమ్రాయాత్రకు వెళ్లి అసువులు బాసిన వారందరికీ స్వర్గలోక ప్రాప్తి కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల వైసీపీ అధ్యక్షులు పులి శివారెడ్డి, ముక్తియార్ అలీ ఖాన్, మౌల్వీలు అయ్యూబ్ సాహెబ్, సైఫుల్లా సాహెబ్, నాయకులు నీళ్ల భాస్కర్,అబ్దుల్ కలీమ్, అప్పల్ల, కువైట్ ఇబ్రహీం, మహబూబ్ బాషా, ఆనంద్, చికెన్ మస్తాన్, జబ్బార్ సాహెబ్, టైలర్ బాషా, సమీ, మున్నా, షాహిద్, అల్లీ, అహ్మద్ బేగ్, అమీన్ పీర్, మదన్మోహన్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు : డీఆర్ఓ మధుసూదన రావు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చెయ్యరాదనీ అన్నమయ్య జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు ఆదేశించారు.మంగళవారం వాల్మీకిపురం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ రికార్డులు పరిశీలించి, స్థానిక అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవి నాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుగుణ, సర్వేయర్ పూర్ణ చంద్ర, వి ఆర్ ఓ లు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై సత్వరమే స్పందించండి :డిఆర్ఓ మధుసూదన్

విశాలాంధ్ర- మదనపల్లె : రెవెన్యూ సమస్యలపై సత్వరమే స్పందించాలని జిల్లా రెవిన్యూ అధికారి (డీఆర్ఓ) మధుసూదన్ ఆదేశించారు. మంగళవారం మదనపల్లె తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం సిబ్బందితో సమావేశమై ప్రజలు భూ సమస్యలపై అధికంగా తహసిల్దార్ కార్యాలయాలకు తిరుగుతున్నారని, వారి అర్జీలను తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయమైన సమస్యలను కాలయాపన చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మదనపల్లె తాహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్వారీపై విచారణ

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-రామసముద్రం : గడచిన సోమవారం విశాలాంధ్ర జాతీయ దిన పత్రికలో గడచిన సోమవారం విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో “అనుమతి గోరంత.. ఆక్రమణ కొండంత “ అని కథనం వెలువడింది స్పందించిన తహసిల్దార్ అజారుద్దీన్ క్వారీ ఆక్రమణలపై వీఆర్వో సర్వేయర్లను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టాలని ఆదేశించారు. దీంతో వీఆర్వోలు సాయి మంజునాథ్ క్వారీలకు వెళ్లి పరిశీలించి అక్కడి పరిస్థితిని తహసిల్దార్ కు నివేదించినట్లు తెలిపారు పూర్తిస్థాయిలో గనుల శాఖ అధికారులతో విచారణ చేస్తామని తెలిపారు.

వెలుగల్లు నీరు అన్ని చెరువులకు నింపుతాం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: రాయచోటి తాలూక పరిధిలోని లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలలోని అన్ని చెరువులకు వెలుగల్లు ప్రాజెక్టు నీరు నింపుతామని అంతేకాకుండా కుడి ఎడమ కాలవలను మరమతులు చేయించి దూరంగా ఉన్న చెరువుల కూడా నీరు నింపుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దొరి చెరువులో జల హారతి పూజలు నిర్వహించి గంగమ్మకు హారతులు పట్టారు. ఆయన మాట్లాడుతూ గత నెలలో పెద్ద తుఫాను వచ్చిన మనకు వర్షం శాతం తక్కువ కురవడం వల్ల చెరువుల నిండలేదని, అందుకనే వెలుగులు ప్రాజెక్టు నీరు ఆగస్టు 3వ తేదీన రామాపురం, లక్కిరెడ్డిపల్లి, గాలివీడు మండలాల కుడి కాలవ ద్వారా నీరు వదిలామని దీంతో ఇప్పటికీ మూడు మండలాల్లో 69 చెరువులు నిండి పుష్కలంగా ఉన్నాయన్నారు. మొత్తం ప్రాజెక్టులో 4.6 క్యూసెక్కుల నీరు ఉండగా ప్రస్తుతం ఒక టీఎంసీ నీళ్లు వదిలామని ఇప్పటికే మూడు మండలాలను పెద్ద చెరువులన్నీ నిండాయన్నారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురవక రైతు ఒక్క పంట కూడా సాగు చేయలేదని రబీ సీజన్‌కు వెలుగల్లు కుడి కాల ద్వారా నీరు విడుదల చేశామని, ఇంకా రెండు నెలల పాటు మారుమూల ప్రాంతాలలో ఉన్న చెరువులు కూడా నీరు నింపుతామన్నారు. పిల్ల కాలవలు పెద్ద కాలువలు మరమ్మతులు చేయించి అన్ని చెరువులు కుంటలకు నీరు వదులు. వెలిగల్లు ప్రాజెక్టు నీరు రాయచోటి నియోజకవర్గాన్ని ఎంతో ఆదుకుంటోందన్నారు. త్రాగడానికి రాయచోటి, రామాపురం, గాలివీడు, చిన్నమండెం మండలాలకు తాగునీరు కూడా ఆదుకుంటోందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చెరువులకు వెలుగల్లు ప్రాజెక్టు నీరు అందిస్తామని ఆయన అన్నారు. 2020లో కుడి ఎడమ కాలవలు మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయని అయితే పనులు మాత్రం అంతంత మాత్రం ఉన్నాయని, ఈసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కుడి ఎడమ కాలువ పిల్లకాలవలు మరమ్మతులు చేయించి వెలుగులు ప్రాజెక్టు నీరు 24 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగొళ్ల రెడ్డయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్, టిడిపి బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులు, దిన్నెపాడు రవిరాజు, మాజీ కో ఆప్షన్ నెంబర్ అజంతుల్లా, టిడిపి సీనియర్ నాయకుడు సిద్ధక వెంకటరామిరెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర సాధికార సమితి సభ్యులు రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, వెలిగల్లు ప్రాజెక్టు ఏ.ఈ భరత్ కుమార్ రెడ్డి, డిఇ రమణయ్య, ఇరిగేషన్ జేఈ భాష, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షలతో హాస్పిటల్ రోడ్డు ప్రారంభించిన మంత్రి

లక్కిరెడ్డిపల్లిలోని కమ్యూనిటీ ఆసుపత్రి రోడ్డు మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 15,00,000 రూపాయలతో సిమెంట్ రోడ్డును ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా మెయిన్ రోడ్డు నుంచి హాస్పిటల్ కి వెళ్లాలంటే చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉండడంతో ప్రాణాలను అరచేతి లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తోందని దీంతో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండూరు వెంకట్రామరాజు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ మేరకు మంత్రి సిమెంట్ రోడ్డును ప్రారంభించి నెలలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, రవిరాజు, పృథ్వీరాజు, బోసు యాదవ్, చెల్లు శ్రీనివాసులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని గుట్టకాడ బలిజపలలో గత కొన్ని నెలలుగా తాగునీటి మోటారు కాలిపోయినది అలాగే పైపులు పూర్తిగా దెబ్బ తినడంతో గ్రామ ప్రజలు సమస్యను టిడిపి రాజంపేట ఇంచార్జ్ జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకో రావడం జరిగినది. వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త మోటారు,పంపును పైపులు ఏర్పాటు చేసి పల్లె ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చడం జరిగినది. మండల తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ శివరాం నాయుడు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ సురేష్ నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-మదనపల్లె: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని గ్రంథాలయ అధికారిణి వసంతకుమారి పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం గ్రంథాలయాల ప్రాముఖ్యత అనే అంశంపై బాపూజీ మున్సిపల్ హైస్కూల్, బూన్ హైస్కూల్, జిల్లా పరిషత్ స్కూల్, జి.ఆర్.టి ఇంగ్లీష్ మీడియం స్కూల్, జ్ఞానోదయ స్కూల్ విద్యార్థులకు గ్రంథాలయంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. వసంతకుమారి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఎంతో అద్భుతంగా జరుగుతున్నాయన్నారు. ప్రతిరోజు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదేవిధం గా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని, ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం జరుగబోయే మహిళా దినోత్సవం కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నారు. బూన్ హైస్కూల్ కరస్పాండెంట్ శంకర్, హెచ్.ఎం రమాదేవి, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి: మంత్రి

విశాలాంధ్ర-రామాపురం: యువత క్రీడల్లో రాణించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలం బండపల్లి పంచాయతీ పరిధిలోని భాస్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జిల్లా జాతీయ యువజనోత్సవాలు కళాశాల చైర్మన్ మన్నూరు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఆయనకు కళాశాల సిబ్బంది యజమాన్యం విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. మొదటిగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నూరు భాస్కర్, స్టెప్పు సీఈవో సుబ్బరాయుడు, బిట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఏసి రెడ్డి, త్రినై కాలేజ్ ఫార్మా ప్రిన్సిపాల్ నాగేంద్ర ఏవో జలజ పీటీలు, టీడీలు పాల్గొన్నారు.

జనగణనలో కులగణన చేపట్టాలి

విశాలాంధ్ర-పీలేరు: సామాజిక న్యాయం, సమానత్వ సాధనకోసం నిరంతరం పోరులో అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ -ప్రజా సం ఘాల ఆధ్వర్యంలో నిరసన జనగణనలో కుల గణన చేపట్టాలని దేశంలో దళితులు, మహి ళలు, గిరిజన మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, సామాజిక న్యాయం, సమానత్వ సాధనకోసం నిరంతరం పోరు సాగిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగిరి సాంబశివ తెలిపారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం పీలేరు అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ -ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సాంబశివ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మకోన్నాడ పాలన సాగుతోందన్నారు. దళిత సంఘ సీనియర్ నాయకుడు గట్టప్ప అణచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మలతోటి నరేష్, ఆటో యూనియన్ నాయకులు బోడేశావల్లి, రాజమ్మ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.వి.రమణ ,దాము శైపుల్లా, హరి పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర- సింహాద్రిపురం: బాల్యం నుంచే విద్యార్థులు చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రవికుమార్ తెలిపారు. మండల పరిధి లోని కస్తూర్బా పాఠశాల నందు మంగళవారం నాడు బాలికల సంరక్షణ, ఆత్మ రక్షణ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడి న విద్యను అలవర్చుకోవాలన్నారు . ఆడపిల ్ల ఆత్మరక్షణ ,సంరక్షణ ,కోసం ఒక వ్యవస్థనే పనిచేస్తుందన్నారు వారికోసం ప్రత్యేకంగా చైల్డ్ లైన్ ఐసిపిఎస్ షూర్ ఎన్జీవో పనిచేస్తు న్నాయని తెలిపారు ఆపదలో ఉన్నవారు ఎవ రికి భయపడకుండా డయల్ 1098 ,100 ,112నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ తప్పితే జీవితమే అంధకారమవుతుందన్నారు. ప్రతి ఒక్క ఆడపిల్ల ఆత్మ రక్షణ కలిగి ఉండాలని అందుకు తల్లిదండ్రులు కూడా పూర్తి సహాయ సహకారం అందించాలన్నారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో రాణించాలని సూచించారు బాల్య వివాహాలు, చెడు మార్గాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ చూపాలని తెలిపారు. బాలికలు యువతులు మహిళల రక్షణ కోసం ప్రభుత్వాల అనేక చట్టాలను అమలులోకి తీసుకొచ్చాయన్నారు అత్యవసర సమయంలో వాటిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సెల్ ఫోన్లు వినియోగం అవసరమేరకు ఉపయోగించుకోవాలన్నారు సైబర్ నేరాల బారిన పడుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

జనగణనతో పాటు కులగణన తప్పనిసరి

- సామాజిక న్యాయం కోసం సిపిఐ నిరసన

విశాలాంధ్ర-కడప: దేశంలో జనగణనతో పాటు కులగణన జరపాలన్న డిమాండ్‌తో, సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం రాజంపేట బైపాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. సిపిఐ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూదేశంలో రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల అణగారిన వర్గాలకు న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కావాల్సింది మతగణన కాదు కులగణన అని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు నిర్ధారించాలి, సీట్ల పంపకం కాకుండా దేశ సంపదలో సమాన పంపకం జరగాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర భారతం లో ఇప్పటికీ అనేక కులాలకు స్వాతంత్ర ఫలాలు అందలేదని అన్నారు.చాలా తక్కువ జనాభా ఉన్న కులాలు రాజకీయ ఆధిపత్యాన్ని సాధించి పాలక వర్గాలుగా మారగా, 80% వరకు జనాభా కలిగిన మిన్న కులాలు మాత్రం అణగారిన స్థితిలో ఉన్నారని చెప్పారు.దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై పెరుగుతున్న దాడులు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, దాని అనుబంధ సంఘాల ఆలోచనల ఫలితమని ఆరోపించారు. సిపిఐ పట్టణ నాయకులు నాగేశ్వరరావు, రమణ, మస్తాన్, వెంకటయ్య, హరి, నరేష్ , శివ ఉదయ్ శ్రీను, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం విద్యార్థులకు ఉపయోగకరం

విశాలాంధ్ర-చెన్నూరు: పుస్తక పఠనం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అందుకోసమే ప్రభుత్వం గ్రంథాలయాలు ఏర్పాటు చేసిందని ప్రతిరోజు గ్రంథాలయాలలో పుస్తక పఠనం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రంథాలయ అధికారి నాగాంజలి పేర్కొన్నారు. మంగళవారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో(గర్ల్స్ హై స్కూల్) పిల్లలకు డ్రాయింగ్ పోటీలు డ్రాయింగ్ మాస్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రంథాల అధికారి మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలని అందుకోసమే కేంద్ర ప్రభుత్వం ఏడాదికి ఒకసారి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు అరుణ పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టి జాబితాలోకి చేర్చాలి

- బిబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజి

విశాలాంధ్ర-కడప: వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి ఓ ప్రైవేట్ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాల్మీకి కులస్తులను ఎస్టి జాబితాలోకి చేరుస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదన్నారు. అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం వాల్మీకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రధానంగా వాల్మీకులు అన్ని రంగాలుగా వెనుకబడి ఉన్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలన్నారు. పేరుకు మాత్రం చైర్మన్, డైరెక్టర్ పదవులు ఇస్తున్నప్పటికీ అవి అలంకారప్రాయంగానే మిగిలిపోతున్నాయన్నారు. 2019 ఎన్నికల సమయంలో కూడా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వాల్మీకి కులస్తులకు తప్పనిసరిగా ఎస్టీ జాబితాలోకి చేరుస్తామని హామీ ఇచ్చారు. తీరా అధికారం లోకి వచ్చిన తర్వాత వాల్మీకి కులస్తులను పట్టించుకోలేదన్నారు. దీంతో గత కొన్ని సంవత్సరాల నుండి రెండు పార్టీలు వాల్మీకి కులస్తులను వారి స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది వాల్మీకి కులస్తులపై కేసులు నమోదయ్యాయని వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. 2026 నాటికి వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు సుధాకర్, రవి, శ్రీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- ఎమ్మెల్యే మాధవిరెడ్డికి వైసీపీ నాయకుల హితవు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి పదేపదే వైసీపీ నేతలు అంజాదుభాష, సురేష్ బాబులపై చేస్తున్న విమర్శలు మానుకొని నగర అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రజల సంక్షేమం కోసం పాటుపడితే బాగుంటుందని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు టి.పి.సుబ్బమ్మ హితవు పలికారు. మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ బాష ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సోమవారం టీడీపీ కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేయకుండా తమ నేతలపై చేసిన వ్యాఖ్యలు అర్థ రహితమని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పదే పదే అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ఏదో ఫ్రస్టేషన్లో చాలా అనారోగ్యకరమైన భాషను ఎమ్మెల్యే వాడుతున్నారని విమర్శించారు. తమ నేతలను గంజాయి బ్యాచ్ అని సంభోదించడం తగదన్నారు. 16నెలల పాలనలో గంజాయిని ఎందుకు అరికట్టలేదని ప్రశ్నించారు. ఎమ్మె ల్యే ను ఏ సామాజిక వర్గం ఓట్లు వేసి గెలిపించ లేదని అన్ని వర్గాలు, కులాల, మతాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని గుర్తు చేసుకోవాలన్నారు. టీడీపీలో ఉన్న మహిళకే ఎమ్మెల్యేగౌరవం ఇవ్వలేదన్నారు. మాజీ మేయర్ సురేష్ బాబు ఇంటి పై చెత్త వేయించి అనారోగ్యకరమైన వాతావరణానికి నాంది పలికారన్నారు. ఎమ్మెల్యేపై ఏ ఒక్క అక్రమ కేసు పెట్టామో నిరూపించాలన్నారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసే సంస్కృతి వారిదేనన్నారు. ఈ సమావేశంలో షఫీ, కె.బాబు, బసవరాజు, జమీలు, రెడ్డిప్రసాద్ నంద్యాల నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10తరగతుల విద్యార్థులకు మంగళవారం గ్రంథాలయాలు వాటి ఆవశ్యకత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, లక్ష్మిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరులో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు కబాడీ, పరుగు పందాలు, వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించినట్లు గ్రంథాలయాధికారిని స్వరూపరాన్ని తెలియజేశారు.

బేస్‌బాల్ టోర్నమెంట్‌లో విద్యార్థికి అవకాశం

విశాలాంధ్ర-లింగాల: రైల్వేకోడూరులో నవంబర్ 14నుంచి 16వరకు ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 బేస్‌బాల్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో పార్నపల్లికి గౌరవం దక్కింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పార్నపల్లి పదవ తరగతి విద్యార్థి చల్లా నాగచైతన్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీ యస్థాయి బేస్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపిక య్యాడు. పాఠశాల హెడ్మాస్టర్ అర్జున్ రెడ్డి, పీడీ విక్టర్ మాట్లాడుతూ నాగచైతన్య ప్రదర్శన శ్లాఘనీయమని పేర్కొన్నారు. జనవరి రెండో వారంలో ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో నాగచైతన్య పాల్గొననున్నట్లు వారుడప జిల్లా రైల్వేకోడూరులో 14నుంచి 16వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 బేస్‌బాల్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో పార్నపల్లికి గౌరవం దక్కింది. నాగచైతన్య ఎంపికపై మండల విద్యాశాఖ అధికారులు విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

టైక్వాండో పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఈనెల 15, 16తేదీలలో ఏపీ టైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన 39వ సబ్ జూనియర్ 8 టీన్త్ క్యాడెట్ 41మొదటి సీనియర్స్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలలో రైల్వేకోడూరు ఎస్ వికె స్పోర్ట్స్ అకాడమికి చెందిన చైతన్యప్రసాద్, నాగమణి, సబ్ జూనియర్ విభాగంలో నాగచరణ్, అభిరామ్, సాయి వర్మ, క్యాడట్ బాలుర విభాగంలో శ్రీరామ్, రామచరణ్, బాలికల విభాగంలో హరిత, నిహారిక బంగారు పతకాలు, వరుణ్ కుమార్, వర్ష శ్రీసుమయ వెండి పతకాలు సాధించారని కోచ్ శివాజీ మంగళవారం పాత్రికేయులకు తెలిపారు. బంగారు పతకాలు సాధించిన 8మంది ఈనెల 21 నుంచి 26వరకు పంజాబ్‌లో జరగబోయే జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో అర్హత సాధించారన్నారు. డిశంబర్ నెలలో హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోచ్ శివాజీ తెలిపారు. విద్యార్థులకు టైక్వాండో ప్రత్యేక శిక్షణ ఎస్‌వికె స్పోర్ట్స్ అకాడమీకే సాధ్యం అని నిరూపించారు.

అన్న ప్రసాదం వితరణ

విశాలాంధ్ర-చిట్వేల్: మానవతా చిట్వేల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు చిట్వేల్ వాస్తవ్యులు మానవతా అధ్యక్షులు తిరుమల విశ్వనాథం రెడ్డెమ్మ, కుమారులు రెడ్డి ప్రణవ నంద కవిత పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు స్థానిక శివాలయం నందు పేదలకు పారిశుద్ధ కార్మికులకు అన్న ప్రసాదం వితరణగా చేయడం జరిగింది. మానవతా చిట్వేలి శాఖ తరపున దాత పుట్టినరోజు జరుపుకుంటున్న కవితకి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అధ్యక్షులు తిరుమల విశ్వనాథం, చైర్మన్ సాయిరాం, కార్యదర్శి ముని రావు, అడ్వైజర్ బోర్డు సభ్యులు రంగారెడ్డి సభ్యులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ పుస్తకాలు అందచేత

విశాలాంధ్ర-బద్వేలు: మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంతకాలు సేకరించడం జరిగింది. ఇలా సేకరించిన సంతకాలు పుస్తకాలను మున్సిపాలిటీ, రూరల్ గోపవరం సంధించిన పుస్తకాలను మంగళవారం బద్వేల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డా.దాసరి సుధ మున్సిపాలిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు చల్ల రవీంద్రా రెడ్డి బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన సంతకాలు పుస్తకాలు అందజేశారు.

రేపు దివ్యాంగ విద్యార్థులకు స్క్రీనింగ్ శిబిరం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక సత్రం బడిలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు సహాయ పరికరాల కోసం స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నట్లు వికలాంగుల నెట్‌వర్క్ డాక్టర్ రఘునాథరెడ్డి తెలిపారు. మెడికల్ క్యాంపులో సహాయ పరికరాలు అవసరమైనవారు తమ సదరం మెడికల్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డులు, జిరాక్స్ కాపీలతో, రెండు వైకల్య ఫోటోలతో గురువారం సత్రం బడిలో హాజరు కావలెనని, మరిన్ని వివరాలకు 9247339815 సంప్రదించాలని కోరారు.

టెట్ అర్హతా పరీక్ష రద్దుకై కృషి చేయండి

- కమలాపురం ఎమ్మెల్యేకి ఎస్‌టీయు వినతిపత్రం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ అర్హతా పరీక్ష రద్దుకై కృషి చేయాలని ఎస్టీయు ఏపీ కడప జిల్లా శాఖ ప్రతినిధులు కమలాపురం తాలూకా శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని సోమవారం కడప పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 25నుంచి 30సంవత్సరాల సర్వీసు కలిగిన వారికి తిరిగి మరల టెట్ అర్హతా పరీక్ష నిర్వహించాలనుకోవడం న్యాయం కాదని, ఆ దిశగా గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం త్వరగా రివ్యూ పిటేషన్ వేసి ఇన్సర్విస్ టీచర్ల ప్రయోజనాలను కాపాడాలని అలాగే పార్లమెంటులో రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009లోని సెక్షన్ 23సవరణ కొరకు బిల్లు ప్రవేశపెట్టేలా ప్రభుత్వ పెద్దలను ఒప్పించాలని రాష్ట్రంలోని లక్ష ఇరవై వేల మంది ఉపాధ్యాయుల సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ఎస్టియు అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, పాలకొండయ్య ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం పొందిన తర్వాత 20, 30 సంవత్సరాల అనంతరం కూడా అర్హత పేరుతో పెట్టే పరీక్షలకు సిద్ధపడాలా లేక పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించాలా తెలియని అయోమయ స్థితిలో నేడు ఉపాధ్యాయులు ఉన్నారని ఉపాధ్యాయులకు నెలకొన్న ఇటువంటి సంకట పరిస్థితి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచిది కాదని నష్టం చేస్తుందని కాబట్టి విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఈ సమస్యపై దృష్టి పెట్టేలా శాసనసభ సభ్యులు ఉపాధ్యాయుల అభ్యర్థనను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో అన్ని అంశాలపై మంత్రి చర్చించేలా సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎస్‌టియు నాయకులు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇలియాస్ భాషా, బాల గంగిరెడ్డి, రామ్మోహన్, సుబ్రహ్మణ్యం, వెంకటసుబ్బయ్య, ఓబులేసు, చెన్నకేశవరెడ్డి, సుదర్శన్ రెడ్డి,మస్తాన్ బాబు,రాజేంద్ర, హరినాథ్, రాజశేఖర్,శివారెడ్డి, వాజిద్, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ రెడ్డి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-రామాపురం: ప్రక్క గృహాలు ఇంటి స్థలాలకు అర్హులైన నిరుపేదలు దరఖాస్తులు ఆయా గ్రామాల సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని రామాపురం మండలంతాసిల్దార్ వెంకటేశులు మండలంహౌసింగ్ ఏఈ కేవెన్ ఎం ప్రసాదులు తెలిపారు. స్థానిక రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న లబ్ధిదారులు ఇంటి స్థలం కోసం పక్కా గృహాలు కోసం ఈ నెలలో 30 తేదీ లోపు దరఖాస్తు సచివాలయంలో చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకునే వారు భార్యాభర్తల ఆధార కార్డుతో ఆన్లైన్ చేసుకోవాలన్నారు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈసమావేశంలో టిడిపి నాయకులు తిమ్మారెడ్డి మహబూబ్ బాషా ఆజాం భాష ధన పెంచల్ రెడ్డి నియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'టాలీ ప్రైమ్ విత్ జీఎస్టీ' సర్టిఫికెట్ కోర్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి), కడప కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఒక నెలపాటు నిర్వహించిన "టాలీ ప్రైమ్ విత్ జిఎస్టి" సర్టిఫికేట్ కోర్సు విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల కోసం ప్రాక్టికల్‌గా రూపొందించిన ఈ కోర్సులో శిక్షణ అత్యంత ప్రయోజనకరంగా సాగింది. ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రవీంద్రనాథ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అకౌంటింగ్, ట్యాక్సేషన్ రంగాల్లో ట్యాలి ప్రైమ్ జీఎస్టీ యొక్క ప్రాధాన్యాన్ని వివరించారు. ఒక నెల పాటు నేర్చుకున్న నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాయని అన్నారు. కామర్స్ విభాగాధిపతి డా.టి. మధుసూదన మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఇలాంటి కోర్సులు విద్యార్థులను ప్రాక్టికల్‌గా తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. కోర్స్ కోఆర్డినేటర్ డా.అంకాల నాగరాజు శిక్షణలో కవర్ చేసిన అంశాలను వివరించారు. తరువాత విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కామర్స్ విభాగంలోని అధ్యాపకులు డా.నీలయ్య, డా.కృష్ణవేణి, రెడ్డి బాషా, లావణ్య, మంజు భార్గవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదు

- టిడిపి నాయకులు అశోక్ రెడ్డి, సుబ్బరాయుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైసీపీ నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య, ఎమ్మెల్యే మాధవీరెడ్డిని ఉద్దేశించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని టీడీపీ 24వ డివిజన్ ఇన్‌ఛార్జి అశోక్‌రెడ్డి, టిడిపి నాయకులు వలిసిగాండ్ల సుబ్బరాయుడులు హెచ్చరించారు. మంగళవారం కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇతర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేవిరెడ్డి ఆదిత్య మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేను ఉద్దేశించి నోటికి వచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. తొలుత వైసీపీలో తన స్థానం ఏమిటో తెలుసుకోవాలన్నారు. నిన్ను నీ పార్టీలోనే వారే విమర్శిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులనుద్దేశించి మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతలు దౌర్జన్యపూరితంగా వ్యవహారించడం సర్వసాధారణం కాదా, తమ పార్టీ అధినేత మొదలుకొని ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు క్రమశిక్షణలతో మెలగాలని సూచించారన్నారు. ఎమ్మెల్యే ప్రజలకు అందిస్తున్న సేవలు, పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నప్రాధాన్యత తమకు తెలుసన్నారు. రాజకీయాల్లో ఉనికి చాటుకునేందుకు, పార్టీ నేతల మెప్పు పొందేందుకు చేస్తున్న ఇలాంటి చర్యలను సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిది అన్నారు. తామెంతో కష్టపడి ఎన్నికల్లో గెలిపించుకున్న ఆమె పట్ల ఇకపై నోరుజారితే సహించేది లేదని హెచ్చరించారు. టీడీపీ నగర అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్, నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముద్దనూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా జోనల్ మలేరియా అధికారి డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ. సీజనల్ వ్యాధులు గురించి జాగ్రతగా ఉండాలి సూచించారు. ఫ్రైడే డ్రైడే,వెక్టర్ కంట్రోల్ హైజిన్ అప్ అప్లోడ్ తప్పకుండ చేయాలని, సీసనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. డెలివరీ రూమ్, వాక్సిన్ రూమ్, వార్డు పరిశీలించారు. డా.కరిష్మా, సిఎచ్వో ప్రసాద్ యాదవ్, విస్తరణఅధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అణగారిన వర్గాలపై ఇంత నిర్లక్ష్యమా?

- జనగణనతో పాటు కులగణన చేపట్టాలి
- సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికై సిపిఐ పోరుబాట
- సిపిఐ దేశవ్యాప్త ఆందోళనలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలని సిపిఐ దేశవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన మంగళవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గాలి చంద్ర మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయి. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు 'సామాజిక న్యాయం సమానత్వం ఆత్మ గౌరవం' కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. నగర కార్యదర్శి వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి.బాదుల్లా, వేణుగోపాల్, విజయలక్ష్మి, మద్దిలేటి, శంకర్ నాయక్, నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మునేయ్య, భాగ్యలక్ష్మి, లింగన్న, చెంచయ్య, గౌస్, దేవి, ఆచారమ్మ, నరసమ్మ, మునెమ్మ, భూదేవి పక్కీరప్ప, రసూల్, గడ్డం శీను, తిరుపాల్, నరేష్, రాముడు, ప్రదీప్, హుస్సేన్, అరుణ్ పాల్గొన్నారు.

'కులగణన చేపట్టాలని'

విశాలాంధ్ర-పులివెందుల: దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర జిల్లా పార్టీల ఆదేశానుసారం సిపిఐ పులివెందుల ఏరియా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం అనంతరం ఆర్డిఓ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, రైతు సంఘం ఏరియా నాయకులు మల్లికార్జున రెడ్డి, యువజన సంఘం నాయకులు నరేంద్ర, గంగాధర్ పాల్గొన్నారు.

దళిత, గిరిజన, బహుజనులకు రక్షణ కల్పించాలి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్

విశాలాంధ్ర-బద్వేలు: దళిత బహుజన గిరిజనులందరూ మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్ పిలుపునిచ్చారు. బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంవద్ద మంగళవారం సామాజిక న్యాయం ఆత్మగౌరవం జనగణనలో కుల గణన చేపట్టాలని. కోరుతూ సిపిఐ బద్వేలు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్ మాట్లాడుతూ సిపిఐ జాతియ సమితి పిలుపులో భాగంగా జనగణలో కులగనన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరవం పేద. పిడత. ప్రజలకు కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏరియా సహాయ కార్యదర్శిలు పి.వి.రమణ, ఇమ్మానుయేల్, పట్టణ కార్యదర్శి బాలు. పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు, జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, వికలాంగుల సంఘం నాయకులు బి.ఓబులేసు, ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవులు, చెన్నయ్య, బీసీ సంఘం నాయకులు గురుమూర్తి, బీసీ రమణ, దళిత నాయకులు పిచ్చయ్య, కేశవయ్య, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, వెంకటయ్య, ఓబులేసు, నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆధార్ సేవలు..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: మండల పరిధిలోని చిర్రాజు పల్లె, నిడి జువ్వి, చిన్న దండ్లూరు, ఇల్లూరు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నట్లు ఎంపీడీవో వెంకట రమణయ్య తెలిపారు. ఈనెల 26వ తేదీ వరకు ఆయా పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. కొత్తగా ఆధార్‌కార్డు నమోదు, చిరునామా మార్పు, ఫోన్ నెంబర్ల లింకు వంటి సేవలు పొందవచ్చునని ఎంపీడీవో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థుల కోసం ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఈ అవకాశం కల్పించినట్లు వెంకటరమణయ్య తెలిపారు. ఇదిలా ఉండగా మంగళవారం ఎంపీడీవో ఆధార్ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.

గ్రంధాలయాలు భావితరాలకు విజ్ఞాన కేంద్రాలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: గ్రంధాలయాలు భావితరాలకు విజ్ఞాన కేంద్రాలు అని వైకోట గ్రంధాలయ లైబ్రేరియన్ సుధాకర్ పేర్కొన్నారు. 58వ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం వైకోటలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏకాగ్రతతో చదవాలన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించామన్నారు. విశిష్ఠ అతిథులుగా జెడ్పీ హైస్కూల్ ఇంఛార్జి హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, తులసి, సిద్దార్ధ యుపి స్కూల్ ఉపాధ్యాయులు హరిత, ప్రవళిక, ఎస్‌వి విద్యానికేతన్ హెచ్ఎం యువరాజ్, రమ్య పాల్గొని విజయవంతం చేశారు.

భూసార పరీక్షల ప్రయోజనాలపై అవగాహన

విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గ పరిధిలోని గోకవరం మండల పరిధిలో (యస్‌యస్‌హెచ్‌పి) స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించిన యస్‌టియల్ వ్యవసాయ అధికారిణులు డి.సాయి జ్యోతి వై యస్ విజయ భారతి గోపవరం మండలం లోని గల బాలికల గురుకుల పాఠశాల నందు వ్యవసాయ శాఖ వారు భూ సార పరీక్షా కేంద్రం కడప నుండి వచ్చిన వ్యవసాయ అధికారిణిలు డి. సాయి జ్యోతి వై యస్ విజయ భారతి లు కలసి మండల వ్యవసాయ అధికారి విజయరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు భూసార పరీక్ష చేసే విధానం,మట్టి నమూనాలు సేకరణ గురించి భూసార పరీక్ష ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్‌టియల్ కడప, ఏవో సాయి జ్యోతి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం, ప్రతి విద్యార్థికి భూసార పరీక్షలు చేసే విధానం పైన, వాటి వలన కలిగే ప్రయోజనం గురించి, మట్టి నమూనాలు తీసే సమయంలో పాటించవలసిన మెళకువలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఈఓ ఓబయ్య, వివిఏ సుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతులకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర-గుర్రంకొండ: పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శెట్టివారి పల్లి మాజీ ఎంపీటీసీ మహబూబాషా తల్లి మృతదేహానికి నివాళులర్పించారు అరిగిల వారిపల్లి మాజీ ఎంపీటీసీ వాసుదేవ మృతి చెందడంతో అక్కడికి చేరుకుని మృద్దేహాన్ని అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపీటీసీ ఎజాజ్ అహ్మద్, ఎల్లుట్ల మురళి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నౌషాద్, జగదీష్, సింగల్ విండో చైర్మన్ మూర్తి స్వామి చంద్రబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేయండి

- అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. మంగళవారం తన నివాసం దగ్గర పలు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వచ్చే అర్జీలను ఎప్పటకప్పుడు పరిశీలించాలని,వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న వెంటనే వాటిని పరిష్కరించడం అధికారుల ప్రథమ కర్తవ్యమన్నారు. ప్రతిరోజు ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తోందన్నారు.

క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జాతీయ గ్రంధాలయ వారోత్సవాలో భాగంగా కడప నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై వారం రోజులపాటు పోటీలు నిర్వహించుచున్నారు. సోమవారం జిల్లా కేంద్ర గ్రందాలయం నందు జిల్లా గ్రంధలయ సంస్థ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్ క్విజ్ పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలను ప్రారంబిస్తూ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్ మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్దులకు ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ క్విజ్ పోటీలు పోటిలకు న్యాయనిర్ణేతగా, ఉపాద్యాయులు ఎ.డి.దేవదత్తము, మంజులవాణి ఉపాద్యాయులు ప్రతాపుడు, పుష్పరాజు నిర్వహించారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాజకుమార్, గ్రంధాలయాదికారులు రాజకుమార్, సురేష్,నవాబ్ జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రామప్రతాప్,శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్ పాల్గొన్నారు. ఈ చదరంగం పోటీలలో దాదాపుగా జూనియర్స్ 10 గ్రూప్స్, సీనియర్ 8గ్రూప్స్ పాల్గొన్నారు. 19వ తేదిన ఉదయం 9గంటలకు మహిళా దినోత్సవం సందర్భముగా నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, కడప నందు నిర్వహించబడునని తెలిపారు. 20వ తేదిన నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, కడప నందు వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సమావేశములో ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని నవంబర్ 30న రాయలసీమ నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సును కడపలో జయప్రదం చేయాలని, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి. జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని ఏఐటీయూసీ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ మాట్లాడుతూ...భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్దరించి కార్మికులకు న్యాయం చేస్తామని ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది దీనితో 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆశగా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసి గెలిపించుకోవడం జరిగిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్న సంక్షేమ బోర్డు చైర్మన్ ను మాత్రమే నియమించింది అన్నారు కానీ పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్‌ను పరిష్కారం చేయలేదని వారు మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు ఉద్దె. మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. లింగన్న, జిల్లా అధ్యక్షులు బి. రామాంజనేయులు, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీ భవన, ఇతర నిర్మాణ రంగా సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్న కార్మికులు తమకు హక్కుగా రావాల్సిన సంక్షేమ పథకాల కోసం పెట్టుకున్నా దాదాపు 50 వేల పైగా లైన్స్ ను పెండింగ్లో ఉన్నాయన్నారు. 2019 సంవత్సరంలో జగన్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ బోర్డు నిర్వీరం చేస్తూ జీవో నెంబర్ 12 14 ను జారీ చేయడం వలన కార్మికుల క్లెయిమ్స్ లు పెండింగ్లో ఉండిపోయాయి అన్నారు. వెంటనే కూడా ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు పునఃప్రారంభించడం కోసం నవంబర్ 30న కడపలో జరిగే రాయలసీమ నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సును భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తూ తూ మంత్రంగా స్వామిత్వ గ్రామ సభలు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మండలంలోని కంసలవాండ్లపల్లి గ్రామంలో స్వామిత్వ గ్రామ సభలను రెవిన్యూ, గ్రామ సర్వేయర్లు లేకుండానే మంగళవారం గ్రామసభలను జరిపించారు. గ్రామ కంఠంలో ఇల్లు, స్థలాలకు అర్హులైన యజమానులకు ప్రాపర్టీ కార్డుల జారీకి ముందు అభ్యంతరాలను స్వీకరణ చేయనుంది. ఇందుకోసం గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా గ్రామ సభలు

నిర్వహిస్తున్నారు. గ్రామ సభలో నిర్వహించే ముందు గ్రామాలలో చాటింపు వేయాల్సి ఉంది. అయితే అధికారులు గ్రామాలలో గ్రామస్తులకు పూర్తిస్థాయిలో తెలియజేయకుండానే గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. అధికారులు కోఆర్డినేషన్ లేకపోవడంతో మదు మూరు గ్రామసభకు రెవిన్యూ, సర్వే శాఖల అధికారులు గైర్హాజర య్యారు. ఒక దశలో గ్రామస్తులు ముఖ్యమైన రెవెన్యూ, సర్వేశాఖ వారు హాజరుకాని గ్రామసభలను ఎందుకు నిర్వహిస్తారని అధికారులను నిలదీశారు. గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకం. గ్రామాలలో ఈ పథకంలో డ్రోన్లతో సహా వివిధ సాంకేతికతను ఉపయోగించి ఆస్తి డేటాను మ్యాపింగ్ చేశారు.

మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్‌లో సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మిషన్స్),కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వి మారుతి ప్రసాద్ కు తమిళనాడు రాష్ట్రం లోని చెన్నైలో గల సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) వారు డాక్టర్ పట్టాను అందజేసినట్లు మిట్స్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) లోని కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగము నుండి పిహెచ్‌డి డిగ్రీ పొందినట్లు, అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ బి. భారతి పర్యవేక్షణలో "యాన్ ఇంటెలిజెంట్ మలీ మోడల్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎమర్జింగ్ అప్లికేషన్స్ యూజింగ్ ఐఓటి" అను అంశం పై చేసిన పరిశోధన కు గాను డాక్టర్ పట్టాను అందజేసినట్లు ఆయన అన్నారు. వి.మారుతీ ప్రసాద్‌ను యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ యెన్.ద్వారకా నాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు మరియు తదితరులు అభినందనలు తెలియజేసారు.

గ్రంథాలయాలు మేధో సంపద భాండాగారాలు

విశాలాంధ్ర-కలికిరి: స్థానిక శాఖ గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ అధికారి అధ్యక్షతన కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖకవి,డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్,ఎంఈఓ- 2 నాగార్జున, సదుం మండల ఇంచార్జ్ ఎంఈఓ, నటరాజ, తెలుగు అధ్యాపకులు జూనియర్ కాలేజ్ కలికిరి మోహన్ రెడ్డి హాజరయ్యారు. చివరగా గ్రంథాలయ అధికారి కవులను దుసాళువ తో సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రెసిడెంట్ షాబుద్దీన్, రమేష్ బాబు, పాఠకులు, శ్రీనివాస కాలేజ్ విద్యార్థులుచ గ్రంథాలయ సిబ్బంది హాజరయ్యారు.

ఎరువుల దుకాణంపై ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలం లోని ఎరువుల దుకాణాలన్నిటి ఏడిఏ రెగ్యులర్ రాయచోటి కే.శ్రీలత అకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు గోడౌన్లో ఉన్న స్టాకులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం హేమలత, ఏఈఓ ఇంద్ర పాల్గొన్నారు.

స్వామిత్వ గ్రామ సభలో అధికారులు

విశాలాంధ్ర-కలికిరి: స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా గుండ్లూరు రెవెన్యూ గ్రామ పరిధిలోగల గుండ్లూరు, అత్తవారిపల్లె గ్రామపంచాయతీలో స్వామిత్వ గ్రామ సభలు నిర్వహించారు.అన్ని మండలాల అధికారి, కలికిరి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ సర్పంచులు, డిప్యూటీ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి,కలికిరి పంచాయతీ కార్య దర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్వేయర్లు ప్రజలతో పాటు పాల్గొన్నారు.

బిఎస్ఎఫ్ జవాన్ కి హీరో సప్తగిరి చేత ఘన సన్మానం

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి క్రాస్ రోడ్‌లో జనరల్ స్టోర్స్ సలీం అల్లుడు అయిన వేంపల్లి ఫిరోజ్ బిఎస్ఎఫ్ జవాన్ లో పని చేస్తున్నారు . ఈ మధ్యన జరిగిన పుల్వామా దాడుల్లో ఈయన కుల మతాలకు అతీతంగా ప్రాణాలను రక్షించాడు. అలాగే అమర్నాథ్ యాత్ర లో 15 అడుగుల కంటే ఎత్తు మట్టంలో ఉన్న ఓ మహిళ అకస్మాత్తుగా పడిపోవడం తెలిసిందే. ఆ సమయంలో బిఎస్ఎఫ్ జవాన్ ఫిరోజ్ ఆమెను రక్షించాడు. ఫిలిం హీరో సప్తగిరి హైదరాబాద్ నుండి తిరుపతికి వచ్చి కె.ఎస్ ఈవెంట్స్‌లో ఫిరోజ్ ను శాలువా కప్పి సన్మానం చేశారు.

దళిత,గిరిజన,మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లి : దేశంలో దళిత,గిరిజన,మైనార్టీలపై కొన సాగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ,జన గణనలో కుల గణన చేపట్టాలని, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా,సిపిఐ బీ.కొత్తకోటలో మంగళవారం స్థానిక జ్యోతి చౌక్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారతీయ అంబేద్కర్ సేన (బాస్) తన సంపూర్ణ మద్దతును ప్రకటిం చింది.సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,బాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్‌లు ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్,మండల కార్యదర్శి జి.రఘునాథ్, ఎం.అష్రఫ్ పి.నారాయణస్వామి, ఎం.గంగులప్ప,దుమ్ము.బాబు,హబీబ్,వి.లక్ష్మన్న,మనోహర్,గంగాధర్,రియాజ్,కార్మికనాయకులు జి.నారాయణస్వామి,దళిత సంఘం నాయకులు రామచంద్ర,బాస్ నాయకులు మాధవ, వెంకటేష్,గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

58వ జాతీయ గ్రంథాలను వార్షికోత్సవంలో విద్యార్థులు

విశాలాంధ్ర-కలికిరి: స్థానిక శాఖ గ్రంధాలయం కలికిరి నందు గ్రంథాలయ అధికారి విజయకుమార్ అధ్యక్షతన 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగాపుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కలికిరి ఎంఈఓ సురేష్ హాజరయ్యారు. విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ ప్రభాకర్ , కలికిరి మండల సిఆర్పి సురేష్, విద్యార్థులు, పాఠకులు హాజరయ్యారు.

బాలికలుఅన్నిరంగాలలోరాణించాలి

విశాలాంధ్ర-మదనపల్లి : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా పాఠశాలలో బాలికలను రక్షించండి బాలికలను చదివించండి అనే అవగాహన సదస్సును మంగళవారం సిడిపిఓ భాగ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబనుసంప్రదించాలనిఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్లు జయరాణి.గౌరీ కస్తూర్బా ఉపాధ్యాయులు ఏఎన్ఎం లు పాఠశాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: దేశంలో జనగణంతోపాటు కులగనన జరగాలని సామాజిక న్యాయం కావాలని సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళిలు తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం మదనపల్లి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ సిపిఐ మదనపల్లి మండల కార్యదర్శి రెడ్డి సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు తిరుమల దేవా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సాయికిరణ్ సిపిఐ నాయకులు గంగాధర్ హరి నరసింహులు ప్రసాద్ రవి తదితరులు పాల్గొన్నారు.

డిఎక్స్ఎడ్జ్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మిట్స్

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వారు విశాఖపట్నంలో జరిగిన "విక్సిత్ భారత్ విజన్ సమ్మిట్-2025"లో డిఎక్స్ఎడ్జ్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి యువరాజ్ తెలిపారు. భారత ప్రభుత్వంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వారు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, నీతి ఆయోగ్ వారు సంయుక్తంగా దేశ అభివృద్ధి లక్ష్యాలతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆద్వర్యంలో విశాఖపట్నంలో "విక్సిత్ భారత్ విజన్ సమ్మిట్-2025" ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ టి.జి. రవికుమార్ ఒప్పంద పత్రాన్ని అందుకున్నట్లు ఉపకులపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎక్స్ ఎడ్జ్ సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర సూక్ష్మ, చిన్న,మధ్య తరహా సంస్థ మినిస్టర్ కొండపల్లి శ్రీనివాస్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ టి. శివ శంకర్ రెడ్డి చేతుల మీదుగా టి.జి రవి కుమార్ అందుకున్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటేకరణ పై ఉద్యమిద్దాం

మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పిలుపు

విశాలాంధ్ర- నిమ్మనపల్లె: రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ, పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్నదని మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ అన్నారు. మంగళవారం నిమ్మనపల్లి మండలంలోని చల్లావారిపల్లె, నల్లంవారి పల్లె, వెంగంవారిపల్లె, అగ్రహారం, నిమ్మనపల్లెలో మదనపల్లి నియో జకవర్గ వైసిపి పరిశీలకులు అనూష రెడ్డి, వి ఎస్ రెడ్డి, మండలా ధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాశ్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులతో కలసి ఆయన పర్యటించారు.వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రంలో కోటి సంతకాలను సేకరించి గవర్నర్ కు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆర్ఐ రమణారెడ్డి, రెడ్డిశేఖర్ రెడ్డి, హేమంత్ కుమార్, నాగరాజా రెడ్డి, చంద్రాయుడు, ఖాదర్ భాషా, రెడ్డి భాస్కర, మహమ్మద్ రఫీ, ముబారక్, సి.వి రమణ రెడ్డి, శంకర, రవి, గంగాధర, సుధాకర, హొటల్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

దళితుల జోలికొస్తే ఊరుకోం :యమలా సుదర్శన్

విశాలాంధ్ర-కలికిరి : దళితుల జోలికొస్తే ఊరుకోమని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ యమల సుదర్శన్ హెచ్చరించారు. కలికిరికి విచ్చేసి మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి హరితో కలిసి ప్రసంగించారు. మా దళితుల జోలికొస్తే ఊరుకోము ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. దళితుల భూములు జోలుకోస్తే మేము పెద్ద ఎత్తున ధర్నాలు చేసి నిరవధిక దీక్షలు కూడా చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే పీలేరు ఎమ్మెల్యేను కలిసి దళితుల భూములపై జరుగుతున్న భూ కబ్జాదారులపై విజ్ఞప్తిచేస్తామన్నారు.

ఇంటి పన్నులను ఆన్ లైన్ లోనే కట్టించాలి

డి.ఎల్.డి.ఓ అమర్నాథ్ రెడ్డి సూచన

విశాలాంధ్ర- నిమ్మనపల్లె: గ్రామ సచివాలయాల నుంచి ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని, ఇంటి పన్నులను ఇకపై ఆన్ లైన్ లోనే కట్టించాలని మదనపల్లె డివిజన్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డి.ఎల్.డి.ఓ) అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం నిమ్మనపల్లె మండలంలో ఆయన పర్యటించారు. రెడ్డివారిపల్లెలోని సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం బండ్లపై గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను, ఉద్యోగుల రిజిస్టర్లను, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితాలను తనిఖీ చేశారు. కొంతమంది సచివాలయ ఉద్యోగులు

సమయపాలన పాటించకుండా మధ్యాహ్నమే ఇంటికి వెళుతున్నారని తమకు ఫిర్యాదులు అందాయని అన్నారు. సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి ఉత్తమ సేవలను అందించాలని సూచించారు.సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులపై తక్షణ చర్యలు తీసుకోవడానికి వెనకాడ బోమని హెచ్చరించారు. పంచా యతీ కార్యదర్శులు ఇకపై ఇంటి పన్నులను ఆన్ లైన్ లోనే కట్టించా లన్నారు. ఎక్కడైనా మ్యానువల్ గా ఇంటి పన్నులకు సంబంధించిన రసీదులను ఇస్తే సంబంధించిన కార్యదర్శులపై చర్యలు తీసుకుం టామని తెలిపారు. ప్రజలకు కూడా పంచాయతీ కార్యదర్శులు ఆన్ లైన్ రసీదు పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, శుద్ధమైన త్రాగునీరుకు ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహమ్మద్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

లెప్రసీ సర్వే పక్కాగా నిర్వహించాలి

- అడిషనల్ డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో ఈనెల 17నుండి 30వ తేదీ వరకు జరిగే లెప్రసీ సర్వే పక్కాగా నిర్వహించాలని అడిషనల్ డి ఎంహెచ్ఓ డాక్టర్ రాధిక కోరారు. రాయ చోటి పట్టణం సంజీవనగర్ కాలనీలో మం గళవారం జరుగుతున్న లెప్రసీ సర్వేని డాక్ట ర్ రాధిక ఆకస్మికంగా తనిఖీ చేసి సర్వే జరి గే తీరును పరిశీలించి సిబ్బందికి సూచన లు సలహాలు ఇచ్చారు. డాక్టర్ రాధిక మా ట్లాడుతూ ప్రతి ఇంటిని ప్రతి వ్యక్తిని సంద ర్శించి స్పర్శలేని మచ్చలను గుర్తించి వారిని ప్రభుత్వాసుపత్రులకు రిఫర్ చేయాలని తెలి పారు. ఈ సర్వే పక్కాగా నిర్వహించడం వ లన వ్యాధిగ్రస్తులను త్వరితగతన గుర్తించి వారికి చికిత్స చేయడం వలన వారికి మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఎస్ఎన్ కాలనీ హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఏఎన్ ఎం కదిరునిస, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

వైభవంగా దీపాలంకరణ సేవ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక కడప రో డ్డు మహేశ్వర నగర్‌లోని శ్రీఉమామహే శ్వర ఆలయంలో స్వామి వార్లకు సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించా రు. ఆలయ ప్రధాన అర్చకులు అయ్యలూ రు కిరణ్‌కుమార్ శర్మ స్వామి అమ్మవార్ల ఉ త్సవమూర్తులకు పుష్పార్చన చేసి మంగళ హారతులు సమర్పించారు. అనంతరం దీప కాంతుల శోభ నడుమ దేవదేవులు నేత్ర శోభితంగా దర్శనం ఇచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు. సహస్ర దీపాలంకరణ సేవ కన్నుల పండువగా జరిగింది.

వైవీయూ బోటనీ స్కాలర్ సునీల్ కుమార్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాల యం బోటనీ స్కాలర్ బుచన పల్లి సునీల్ కు మార్‌కు వైవి యూ డాక్టరేట్‌ను ప్రకటించింది. స్కాలర్ సునీల్ కుమార్ ఆ శాఖ ఆచార్యులు మధుసూదనరెడ్డి ప ర్యవేక్షణలో "ఎక్స్-సిటు కన్జర్వేషన్, పాపులే షన్ స్ట్రక్చర్ ఆఫ్ టీరోకార్పస్ శాంటలినస్ ఎల్.ఎఫ్ అండ్ ఇట్స్ అసోసియేటెడ్ ట్రీ అసెంబ్లేజి ఇన్ శేషాచలం బయోస్ఫియర్ రి జర్వ్, ఇండియా" అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయా నికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకు లపతి మార్గదర్శకం మేరకు నియమితులైన పరీక్షకుల బోర్డు అలానే వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా సునీల్ కుమార్ థీసి స్ డాక్టరేట్‌నకు అర్హత ఉన్నట్లు ప్రకటిం చారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రో లర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి కృష్ణారావు స్కాలర్ బుచనపల్లి సునీల్ కు మార్‌కు పీహెచ్డీ నోటిఫికేషన్ ను ప్రకటిం చారు. ఈ స్కాలర్ రాసిన పరిశోధన పత్రా లు పలు జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సునీల్ కుమార్‌ను అధ్యాపకులు,వస్కాలర్లు, విద్యా ర్థులు అభినందించారు.

గ్రామానికి దారి మూసివేత

- దుశ్చర్యకు ఒడిగట్టిన కొందరు స్థానికులు

విశాలాంధ్ర-మదనపల్లె: గ్రామాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యల నడుమ స్థానికంగా ఉన్న కొందరు మదనపల్లె మండలం, వేం పల్లె పంచాయతి, ఎగువకొనకుంట్ల వారిపల్లె గ్రామానికి దారి లేకుండా 20రోజులుగా రోడ్డుకు అడ్డంగా మట్టితోలి దారిని పూర్తిగా మూసేశారు. దీంతో గ్రామంలోని 29కు టుంబాలు ప్రజలు రాకపోకలు సాగించేందు కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్య ంగా రోగులు ఆసుపత్రికి వెళ్లాలన్నా, విద్యా ర్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా, రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లాలన్నా, వ్యవసా య పొలాల నుంచి ధాన్యం, గడ్డి, వ్యవసా య పనిముట్లు, తదితర వస్తువులు ఇళ్లకు, పొలాలకు తరలించుకోవాలన్నా తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. దారిని తెరవాలని అ డిగితే స్థానికంగా గొడవలకు దిగడం, ఘర్ష ణలు పడడం చేస్తున్నారని గ్రామస్తులు వాపో తున్నారు. వారిని ఎదిరించే శక్తి మాకు లేద ని అధికారులకు, పోలీసులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దారిని మూసేసిన వారిపై చర్యలు తీసుకొని వెంటనే దారి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై తహశీల్దార్ కి షోర్‌కుమార్ రెడ్డిని వివరణ కోరగా పంచా యతీ సెక్రటరీ, వీఆర్వోలను సంఘటనా స్థ లానికి పంపామని, అయినా వారు దారికి అ డ్డుగా వేసిన మట్టిని తొలగించలేదన్నారు. వారిపై కేసు నమోదు చేయమని పోలీసుల కు రెఫర్ చేశామన్నారు. దారిని తెరవకపో తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- సీఎం చంద్రబాబుకు సిపిఐ బహిరంగ లేఖ

విశాలాంధ్ర-కడప రూరల్: కడప జిల్లా ప ర్యటనకు విచ్చేస్తున్న సీఎం చంద్రబాబు జి ల్లాపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా కా ర్యదర్శి గాలి చంద్ర బహిరంగ లేఖ విడుదల చేశారు. నేడు కమలాపురం పర్యటనకు వి చ్చేస్తున్న సీఎం జిల్లాలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి నికరజలాలు, పారిశ్రామిక అభి వృద్ధికి నిధులు కేటాయించాలని వారు డ ిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సీ పీఐ జిల్లా కార్యాలయంలో విలేకరులతో వి లేకరులతో మాట్లాడారు. నిత్యం కరువులతో తల్లడిల్లుతున్న కడప జిల్లాలో ఇప్పటికే అ నేక అభివృద్ధి పనులు వెనుకబడి వున్నాయ న్నారు. శిలాఫలకాలకే పరిమితమైన ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపై నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు. మూతపడ్డ చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం తెరిపించాలన్నారు. కొప్పర్తి పారిశ్రామిక కేంద్రంలో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల పేరుతో భూములు తీసుకొని ఏర్పాటు చేయని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న గాలేరు నగరి రెండో దశ, తెలుగు గంగ పంట కాలువల నిర్మాణం, రాజోలి రిజర్వాయర్ నిర్మాణం, రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి, శ్రీశైలం కనీసం ఇటువంటి 854 అడుగులు అమలు చేయాలన్నారు. మైలవరం, దుగ్గయపల్లె, మాధవరం సొసైటీలను అపేరల్ పార్కు పరిధిలోకి తీసుకురావాలన్నారు. యోగి వేమన, ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ ల అభివృద్ధికి నిధులు కేటాయించి అదనపు కోర్సులు ఏర్పాటు చేయాలని, అక్రమ నియామకాలపై విచారణ జరిపించాలని, అక్రమాలకు నిలయంగా మారిన వైవియూ ఇన్చార్జి రిజిస్ట్రార్ పుత్తా పద్మను తొలగించి ంగ్యులర్ రిజిస్ట్రార్‌ను నియమించాలన్నారు. బద్వేల్ నియోజకవర్గం కడప జిల్లాలోనే కొనసాగించి పరిపాలన సౌలభ్యాన్ని కల్పించాలన్నారు.

షాట్ పుట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-నందలూరు: పాఠశాల క్రీడా పోటీలలో భాగం గా రాష్ట్రస్థాయి షాట్ పుట్ పోటీ లకు మండలంలోని జ్ఞాన దీప్తి ఆంగ్ల మాధ్య మం ఉన్నత పాఠశాల విద్యార్థిని గుగ్గిళ్ళ స్వాతి ఎంపిక కావడంతో పాఠశాల కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్ విద్యార్థిని అభినందించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమం లో అయన మాట్లాడుతూ కడపలో జరిగిన ఎం పికలో ఉమ్మడి కడప జిల్లా నుండీ అనేకమంది విద్యార్థినులు పోటీ పడగా వారినుండి అండర్ 17విభాగంలో గుగ్గిళ్ళ స్వాతి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నిడిగంటి లక్ష్మి, ఏవో వెంకటరమణ, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, లక్ష్మీ, కోచ్ నాగేంద్ర ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పట్టించుకోరా?

- జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ ఆవేదన

విశాలాంధ్ర-కడప రూరల్: జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు అనేక సమస్యలతో కనీస వే తనాలు లేక చాలి, చాలని వేతనాలతో కుటుం బాలను పోషించుకోలేక ఆర్థికంగా అనేక ఇ బ్బందులతో సతమతమవుతూ సమస్యలతో అ ల్లాడుతున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవా ధ్యక్షులు గుంటి వేణుగోపాల్ తెలిపారు. మంగ ళవారం స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాల యంలో ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మరియమ్మ అధ్యక్షతన జరిగిన ఆశా వర్కర్ల జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేక రాజకీయ నాయకుల, అధికారుల వేధింపులు భరించలేక వారు చెప్పిన పనులు చేయలేక ఒత్తిడికి గురి అవుతూ మానసిక వేద నతో అల్లాడుతున్నారని అన్నారు. తక్షణం సమ స్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. యూనియన్ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.శాంతమ్మ, జిల్లా కోశాధికారి సి.అమ్ములు ఉపాధ్యక్షులు టీ. అనసూయ, వరలక్ష్మి, అనిత, సుధారాణి, మంజులవాణి, నారాయణమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

- సచివాలయ ఉద్యోగులకు ఎమ్మెల్సీ సూచన

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యల ను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సచివాలయ ఉ ద్యోగులకు సూచించారు. పులివెందుల పట్ట ణంలోని పలు వార్డు సచివాలయాలను మం గళవారం ఆయన పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితి, సిబ్బంది హాజరు మరియు పనితీరును స్వయంగా పరిశీలించి న ఎమ్మెల్సీ, సిబ్బందితో సమావేశమై పలు అంశాలను ప్రశ్నించారు. ముందుగా పట్ట ణంలోని ఉలిమెళ్ళ, చెన్నారెడ్డి కాలనీ, గుంత బజార్ వార్డు సచివాలయాలను సందర్శించా రు. ఆయన సచివాలయ సిబ్బంది హాజరుప ట్టికను పరిశీలించి, మొత్తం ఎంతమంది సి బ్బంది పనిచేస్తున్నారో అడిగి తెలుసుకు న్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవలకు సంబం ధించిన సదరన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించి, అది సజావుగా అమలవుతుందా లేదా అని ఆరాతీశారు. ముఖ్యంగా, హెల్త్ కార్డులలో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడానికి సంబంధించి పోర్టల్‌లో ఆప్షన్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరుగుతోందని సిబ్బంది రామగోపాల్‌రెడ్డికి వివరించారు. సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీనిచ్చారు.

మత్తుపదార్థాలపై అవగాహన

విశాలాంధ్ర-కడప: కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 'నషాముక్త్ భారత్ అభియాన్' ప్రారంభించి 5సంవత్సరా లు పూర్తి చేసుకున్న సందర్భంగా, కడప నగ రంలోని ఉక్కాయపల్లి సాయికృప నర్సింగ్ కా లేజీ యందు మంగళవారం నర్సింగ్ విద్యార్థు లకు మత్తు పదార్థముల వల్ల కలిగే దుష్పరిణా మాలు, ఆరోగ్య సమస్యలు గురించి అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యా లకు వ్యతిరేకంగా వారిచేత ప్రతిజ్ఞ చేయించ డం జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణ కిషోర్ ఏ.డి (డిజబిలిటీ), కలెక్టర్ ఆఫీస్ కడప ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవిద్య, అధ్యాపకులు మరియు విద్యార్థులు సుమారు 500 మంది, డీడీఎసి సిబ్బంది, నార్కోటిక్ సెల్ నుండి మల్లయ్య, ఈగల్ సిబ్బంది అయ్యుబ్ ఖాన్, గురు శేఖర్ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సీఎం సహాయ ని ధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మె ంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ ని యోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. ఓబువారిపల్లి గ్రామానికి చెందిన శ్రీరాం శంకరయ్య కు 68.987, వైకోట గ్రామాలకు చెందిన జ్ఞా నంకొండ నాగేంద్రకు 43.961, అత్యారపు దౌలత్ భీ కుటుంబానికి 30.786, కొండేటి ఆదినారాయణకు 37.114, కటారు హరి నరసింహులుకు 76.084, మంగంపేట గ్రా మానికి చెందిన దాసరి ప్రభావతికి 25.65 5, ఏసం శివయ్యకు 9.200, ఆర్ఆర్-2కు చెందిన పుల్లగంటి అరుణకు 25.000, కొత్త మంగంపేటకు చెందిన పేరూరి వెంకట సు బ్బమ్మకు 1,48,799, గోవిందంపల్లి పంచా యతీకి చెందిన దక్షిరాజు సుజాతకు 32. 000, శంకరాపురం చెందిన జ్యోతి సుబ్బమ్మకు 39.232, మంగళంపల్లి హరిజ నవాడకు చెందిన కోనేటి రితిక కుటుంబానికి 61.084 రూపాయలు చెక్‌లను తీసుకుని స్వయంగా భాదితుల నివాసాలకు వెళ్లి అప్యాయంగా పలకరించి చెక్‌లను అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, కల్లా చలపతి, సింగమాల విశ్వనాథరెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, మహెంధర్ రెడ్డి, అడపాల బాలాజీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.